# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 18-11-2025 పేజీలు : 7




# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

- అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తా..
- చెన్నాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ఉమ్మడి రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 17

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో రూ.25 లక్షల నరేగా మరియు ఎస్డిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువాలు కప్పి, మహిళలు కోలాటాల నడుమ ఘన స్వాగతం పలికారు. జీపీ భవనంలో సెక్రటరీ గదిలో గ్రామ కార్యదర్శికి ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బస్సులకు మహిళలకు ఓనర్లను చేసినట్లు తెలిపారు.

## మహిళా సమైక్య సంఘాలు జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటుచేయాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- మెప్మా, హార్టికల్చర్ అధికారులతో సమావేశం

మిగతా 5లో...




# పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం

- పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం - చిన్నపిల్లలు దేవుళ్ళతో సమానం
- ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం - అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి
- కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు - ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ
- రాష్ట్ర పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని పేదరికంలో ఉన్న పిల్లలను ఆరోగ్యంగా ఉంచడం కోసమే ప్రభుత్వం బలమైన ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటుందని,చిన్న పిల్లలు దేవుళ్లతో సమానంగా అంగన్వాడీ టీచర్లు చూసు కోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీ స్కూల్ చిన్నారులకు ప్రతీ రోజు 100 మి.లీ పాలపంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర,ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్ర,అదనపు కలెక్టర్ మహేందర్ జీలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడీ కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని,ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు.

మిగతా 8లో...



# ప్రతి రోజు తడి చెత్త ప్లాంట్‌కు చేరాలి

- ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయండి
- నగర మేయర్ గుండు సుధారాణి
- బయో కంపోస్టు ట్రయల్ రన్‌ను కమిషనర్ తో కలిసి పరిశీలించిన మేయర్
- నగరంలో 5 ప్రాంతాల్లో యూనిట్ ల ఏర్పాటు

6 లో..

# అంగన్వాడి ఆధ్వర్యంలో వయోవృద్ధులకి ఘన సన్మానం



**నల్లబెల్లి/ నవంబర్ 17 (ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వయోవృద్ధులకు ఘన సన్మానం నిర్వహించారు. అంగన్వాడి టీచర్ ఆవునూరి సుజాత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కదురు పుల్లమ్మతో పాటు ఊటుకూరి సరోజన, ఆసం చిలుకమ్మ, అంబాల సరోజన, కూస మల్లికాంబ, యాదగిరి సమ్మక్క, తాళ్లపల్లి రామక్కలను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు వృద్ధుల సేవ దైవసేవతులేనని, వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులు తరచుగా పరిశీలించాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి స్వయంగా ఖర్చు చేసి వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవి పల్లి మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, నాగరాజుపల్లి పంచాయతీ కార్యదర్శి డాక్టర్ ఆర్. విష్ణు, ఏపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు, కూస కొమురెల్లి, అనుముల రామచంద్రు, ఎరుకల జనార్ధన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య



**నల్లబెల్లి నవంబర్ 17 (ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండల ప్రజలు శీతాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నల్లబెల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య సూచించారు. సోమవారం ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ పగటి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగి చిన్నపిల్లలు, వృద్ధులు, ఆస్తమా రోగులకు ఇన్ఫెక్షన్ల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, ఆస్తమా వ్యాధిగ్రస్తులు ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 5 గంటల తర్వాత బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా చలి కోటు (స్వెటర్) ధరించాలన్నారు. శీతల పానీయాలు, చల్లని ఆహార పదార్థాలు పూర్తిగా మానుకోవాలని, వేడి పానీయాలు, తాజాగా తయారయ్యే వేడి ఆహారాన్ని తీసుకోవాలని ఆయన తెలిపారు. ఏదైనా దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు కనిపించిన వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్నారని, ఆస్తమా రోగులు వైద్యుల సూచనలు నిర్లక్ష్యం చేయకుండా పాటించాలని డాక్టర్ ఆచార్య విజ్ఞప్తి చేశారు. మండల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు.

# బ్యాక్ లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలి

## తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి



**ఏటూర్ నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి** బ్యాక్ లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలినీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ఎస్ ఓ కి ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డీఎస్సి వేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఆరు శాఖలలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, మరియు శాంక్షన్ గానీ కాళీ ఉద్యోగాలను కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి ఆర్థిక శాఖ ద్వారా %+. ా. ౩. చీూ%. 1449ని విడుదల చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారు. వాటి కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే కాని రిన్యూవల్ పేరుతో వాటిని యధావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తున్నారు. దీనితో ఏజెన్సీ ప్రాంతం లోని ఆదివాసీ యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో దాదాపు 3431 వివిధ ఉద్యోగాలు కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు, ఇందులో 1600 రెగ్యులర్ ఉద్యోగాలు, వీటిలో అత్యధికంగా 1317 ఉపాధ్యాయ పోస్టులు. కావున ఖాళీగా ఉండి సాంక్షన్ కానీ వాటిని సాంక్షన్ చేసి అన్నిటినీ రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. అలాగే నాలుగేళ్లుగా %ు=×-జూ=% రుణాలు అందక ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఆదివాసీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే %జమీూజు×% పథకం అమలు కావడం లేదు కావున ఈ రుణాలను మంజూరు చేసి ప్రభుత్వం ఆదివాసీలకు న్యాయం చేయాలని మరియు సుప్రీంకోర్టు కొట్టివేసిన జీవో నెంబర్ 3 ని వెంటనే పునరుద్ధరించాలి ఆదివాసీ నిరుద్యోగులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగాలు కల్పించాలని, అదేవిధంగా జీవో 1449 రద్దు చేయాలని అన్నారు లేకపోతే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మరియు నిరుద్యోగులతో కలిసి ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పునెం నాగేష్, కురసం చిరంజీవి, కోరం చిరంజీవి, తోలం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ క్లబ్ ఐఎస్ఐ స్ఫూర్తి కాటారం డివిజన్ అధ్యక్షులుగా వేల్పుల చంద్ర మౌళి నియామకం



**మహాముత్తారం,నవంబర్ 17. ప్రజాజ్యోతి** ఐఎస్ఐ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ అకాడమీ 2025-26 కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐఎస్ఐ ఇంపాక్ట్ క్లబ్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంలో ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ కాటారం డివిజన్ అధ్యక్షులుగా వేల్పుల చంద్ర మౌళిని అధికారికంగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఐసీఐ ఇంపాక్ట్ క్లబ్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి అందజేశారు. ఈనియామకంతో కాటారం డివిజన్‌లో ఇంపాక్ట్ క్లబ్ సేవలు మరింత విస్తరించనున్నాయని, యువతలో నాయకత్వ నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వ వికాసం కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి ఐఎస్ఐ ఇంపాక్ట్ క్లబ్ ప్రతినిధులు, ట్రైనర్లు,సభ్యులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 17)** మండలంలోని కొర్కిశాల మోడల్ స్కూల్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంస్కృతిక సారధి ఎర్రన్న కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు బాల్యవివాహాలపై భేటీ బచావో భేటీ పడావో అవగాహనా కార్యక్రమాన్ని పాటల ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి మాట్లాడారు. ??బాల్య వివాహాలు అనేది చట్టరీత్యా నేరమని18 ఏళ్ల లోపు బాలికకు వివాహం చేస్తే శిక్షార్హులవుతారన్నారు. ?బాలికలు విద్యను అభ్యసించడం ద్వారానే మెరుగైన భవిష్యత్తును పొందగలరని,ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కాగలరన్నారు. ?బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు ఎదురైవుతాయని చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదమన్నారు. ?పిల్లలు ఎవరికైనా బాల్య వివాహం గురించి తెలిస్తే వెంటనే 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. ?వైస్ ప్రిన్సిపాల్ రఘుపతి మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పఢావో లక్ష్యాలను తమ పాఠశాల అమలు చేస్తుందని బాలికలకు విద్య ప్రాధాన్యత గురించి నిరంతరం అవగాహన కల్పిస్తామని తెలిపారు. ?ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని, వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో పోలీసుల విస్తృత తనిఖీలు



ఏటూర్ నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి

ఏటూరునాగారం మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో సోమవారం అన్ని కిరాణా షాపులలో ఏటూరునాగారం ఎస్.ఐ రాజకుమార్, నరేష్ లు సిబ్బందితో నార్కోటిక్ స్నిపర్ డాగ్ తో విస్తృత తనిఖీలు చేపట్టినారు ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు మరియు చిన్నపిల్లలకు గుట్కా సిగరెట్లు అమ్మినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు.

## పొగ మంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయకండి

### ఏటూర్ నాగారం ఎస్ ఐ రాజ్ కుమార్

ఏటూర్ నాగారం నవంబర్ 17ప్రజా జ్యోతి

వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలై నంత వాహనదారులు రాత్రి, తెల్లవారు జామున ప్రయాణాలు చేయద్దని వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఎస్. ఐ రాజ్ కుమార్ ప్రజలను కోరారు. ఏటూరునాగారంలో రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని సూచించారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచిస్తూ, వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**పార్థివదేహానికి పూలమాల**

**నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**

ఏటూర్ నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి



మండల కేంద్రానికి చెందిన గోగు లక్ష్మీనారాయణ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో గోగు లక్ష్మీనారాయణ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఖలీల్ ఖాన్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్, దుర్గం కొమురయ్యా , జనగాం సమ్మయ్య,కందుకూరి రతన్,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,మండల నాయకులు ఉమ్మనేని రమేష్,గంపల శివ కుమార్,పడిదల హనుమంత్, పోలబోయిన గోపాల్,నెగరికంటి ముతేష్ , కందుకూరి రతన్,మామిడి రాంబాబు,వావిలాల సాంబశివరావు, సునరికాని శ్రీను,రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో భక్తుల సందడే సందడి

### కార్తీక మాస చివరి సోమవారం ప్రత్యేక పూజలు



రఘునాథపల్లి. నవంబర్ 17( ప్రజాజ్యోతి )

పద్మశాలి కులస్తుల దైవమైన శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో కార్తీకమాస చివరి సోమవారం భక్తులతో ఆలయం కళకళలాడింది. మండల కేంద్రమైన రఘునాథపల్లి లో గల శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో నూతన ఏర్పాటుచేసిన దర్వాజా ప్రారంభం చేశారు. భక్తులు తెల్లవారుజామున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి కులస్తులు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ భక్త మార్కండేయ స్వామిని పూజలు నిర్వహించారు. పండితులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా. రఘునాథపల్లి గ్రామ పద్మశాలి కులస్తులు కరిమికొండ వెంకటేశ్వర్లు. చింతకింది బిక్షపతి. గుండె కృష్ణమూర్తి. తలకొక్కుల బిక్షపతి. కరీంకోండ సిద్దయ్య. అంబటి బాలరాజు. చింతకింది కృష్ణమూర్తి. గుండ మధు. గుండె ఎల్లయ్య. కరీంకోండ నాగేష్.. సీతయ్య. కారంపూడి సాంబమూర్తి, మంతెన ఉప్పలయ్య, చింతకింది లక్ష్మీనారాయణ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష గౌరమ్మ పూజ కార్యక్రమం

ఏటూర్ నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి

ఏటూరునాగారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం లో సోమవారం లక్ష పసుపు గౌరమ్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు అనంద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ, పసుపు గౌరమ్మ లోపాటు




కలశం పూజలు నిర్వహించారు. దీంతో పండుగ వాతావరణం ఏర్పడింది. కార్యక్రమం లో ఆలయ చైర్మన్ గౌరీ శంకర్ అల్లి శ్రీనివాస్ బోడ సత్యం పర్వతాల లాలయ్య రాజు మైనర్ బాబు గోపి తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి చీరలు వచ్చేశాయి

### మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు

ఏటూరు నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి



ఏటూర్ నాగారం గ్రామీణ ప్రాంతాలలోకి ఇందిరా మహిళా శక్తి చీరలు రావడం జరిగింది. సోమవారం మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోవడంతో ఏటూర్ నాగారం మండల సమాఖ్య ఏపిఎం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను ఎంపీడీవో కార్యాలయం అదనపు గదులలో ఏటూర్ నాగారం . తాడ్వాయి. మంగపేట. కన్నాయి గూడెం. వాజేడు. నుగురు వెంకటాపురం. మండలాలకు పంపిణీ చేయడం కోసం నిలువ చేశారు. ఇందిరమ్మ చీరలు మండల కేంద్రానికి రావడంతో స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో నాయకులు ఇందిరమ్మ చీరలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలి. వారందరినీ కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు మహిళలను కోటీశ్వరులను చేస్తాము అంటే కొంతమంది ఎద్దేవ చేస్తున్నారు కానీ ఇప్పటికే చాలా మండల సమాఖ్యల్లో కోట్ల రూపాయల నిధులు ఉన్నాయి మహిళలు కోటీశ్వరులు కావాలన్నది ఒక కల కాదు. దాన్నీ నిజం చేసి చూపిస్తున్నాము అక్క చెల్లెమ్మలంతా కోటీశ్వరులు కావాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం ఇంట్లో ఆడబిడ్డ సంతోషంగా ఉంటే కుటుంబమంతా సంతోషంగా ఉంటుంద ని రేవంత్ రెడ్డి విశ్వసిస్తారు అందుకే కొద్దిగా మహిళా శక్తి ద్వారా మహిళలను కోటీశ్వరులను చేస్తున్నారు మహిళలంతా వ్యాపార రంగాల్లో రాణించాలని సీఎం కృషి చేస్తున్నారు ఉచిత బస్సు ప్రయాణం నుంచి.. ఆర్టీసీకి అద్దె బస్సులు ఇచ్చే స్థాయికి మహిళా సంఘాలు ఎదిగాయి మహిళా సంక్షేమ కేంద్రం గాని రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు కొనసాగుతున్నాయి హాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలను సైతం మహిళా సంఘాల చే కుట్టిస్తున్నాముప్రతి సంవత్సరము 20 వేల కోట్ల రూపాయలకు తగ్గకుండా మహిళా సంఘాలకు బ్యాంకింగ్ రుణాలు ఇప్పిస్తున్నాము మహిళా సంఘాలకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తున్నాయి ఎంతోమంది బడాబాబులు బ్యాంకులకు లోన్లు ఎగవేస్తుంటే.. మహిళా సంఘాలు 99 శాతం లోన్లు తిరిగి చెల్లిస్తున్నారు వేల కోట్లు కొల్లగొట్టే లలిత మోడీల కన్నా. తెలంగాణ ఆడబిడ్డలు నయం అని బ్యాంకులు భావిస్తున్నాయి పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారు మరి ముఖ్యంగా శ్రీకాకుళం వంటి మారుమూల ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారులు దోపిడీ భరించలేక ఎన్నో విప్ల ఉద్యమాలు పుట్టుకొచ్చాయి అందుకే కొప్పుల రాజు వంటి ఐఏఎస్ లు మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందజేశారు వడ్డీ వ్యాపారుల దోపిడీపై అంకుశం గా మహిళా సంఘాలు పనిచేశాయి మహిళా సంఘాలకు ఇచ్చే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుంది మహిళా సంఘాలు ఏకంగా స్త్రీనిధి బ్యాంకును ఏర్పాటు చేసుకున్నాయికోట్ల వ్యాపారాలను మహిళా సంఘాలు ఇచ్చేందుకు మా ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ప్రారంభమైన మహిళా సంఘాల ప్రయాణం.. ఇప్పుడు సోలార్ ప్లాంట్ల, రైస్ మిల్లు లు, గోదాములు నిర్వహించే స్థాయికి ఎదిగాయిఆదిలాబాదులో ఆదివాసి బిడ్డలు తయారుచేసిన ఇప్ప పువ్వు లడ్డూలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగాయి ఇప్ప పువ్వులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి అందుకే ములుగులో ఇప్ప చెట్లు పెంచుతున్నాము హైటెక్ సిటీ లో గల ఇందిర మహిళా శక్తి బజార్ తరహాలో మరిన్ని బజార్ లు హైదరాబాద్ నల్లుమూలల ఏర్పాటు చేస్తాము గ్రామీణ మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో పట్టం కడుతున్నాము లోకల్ ప్రొడక్టకు గ్లోబల్ ప్రాముఖ్యతను కల్పిస్తున్నాము మన ప్రొడక్టులకు మరింత ప్రమోషన్ కల్పిస్తామమండల సమాఖ్యలు ఒంటరి మహిళలకు భరోసా కల్పించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మహిళా సంఘాలు అడ్వాన్సులు ఇచ్చే స్థాయికి ఎదిగాయి చేతిలో డబ్బులు లేని లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను ప్రారంభించుకోవడానికి మహిళా సంఘాలు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాయిలోన్ బీమా, ప్రమాద బీమా పథకాలతో మహిళలు మహిళా సమాఖ్యల్లో ధైర్యంగా చేరుతున్నారు స్వయం సహాయక సంఘాలతోనే మహిళలకు గుర్తింపునలుగురితో కలిసి నలుగురు సంక్షేమం కోసం పనిచేసే సంఘాలు %ఒప్పు% లుసగటు స్త్రీ అస్తిత్వం స్వయం సహాయక బృందంఆడబిడ్డలం మేము. అందర్నీ ఆదరిస్తాం.. అనగదొక్కాలని చూస్తే ఆదిశక్తులమవుతాం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు. గుడ్ల దేవేందర్. వావిలాల నరసింహారావు. చిన్న ఎల్లయ్య. గంపల శివకుమార్. పడిదల హనుమంతు. సర్వ అక్షిత్ కుమార్. పోలబోయిన గోపాలు. ఎల్లయ్య. సర్వ సాయి. తదితరులు పాల్గొన్నారు

# మై జీడబ్ల్యూఎంసి ఆప్ లో ఫిర్యాదు చేయొచ్చు

**- ప్రజలకు ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా అవగాహన కల్పించండి**

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ - వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం**




**వరంగల్ సిటీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి):**
మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని 18, 19వ డివిజన్ లలో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లుగా ఫిర్యాదులు వచ్చాయని, టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం చుట్టు కంచె (ఫెన్సింగ్) వేయాలని ఒకవేళ ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే అట్టి మండల పరిధిలో గల తహసీల్దార్ కు ఫిర్యాదు చేయాలని సూచించాలని తెలిపారు. మై జీడబ్ల్యూఎంసి ఆప్ గురించి ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్ కు వచ్చి ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే ఈ అప్ లో ఫిర్యాదు చేసేలా నగర వాసులకు అవగాహన కలిగించేలా అధికారులు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. వివిధ అభివృద్ధి పనులకు చెందిన డాక్యుమెంట్స్ (ఏంబి లు) తదితరాల పత్రాల కదలికతో పాటు బిల్లుల చెల్లింపులు సంబంధిత ఫైల్స్ అకౌంట్స్ వరకు చేరే ప్రక్రియ జీ ఐ ఎస్ ద్వారా నమోదు జరగాలని దీని వల్ల భవిష్యత్తులో ఫైల్ కదలికలు సులభంగా చూడవచ్చని ఇందుకోసం అధికారులకు సాంకేతిక శిక్షణ అందించేలా చూడాలని, అసెస్మెంట్ ల సమాచారం తప్పుగా నమోదు ఐన తరుణంలో అట్టి గృహాలకు 25 సార్లు పెనాల్టీ విధించిన నేపధ్యంలో వాటిని తొలగించడానికి మిషన్ మోడ్ లో చేపట్టి డివిజన్ ల వారిగా ఆర్ ఐ లకు జాబితాలు అందజేసి వారి పరిధి లో 25 సార్లు పెనాల్టీ పడిన నిర్మాణాలకు తొలగింపు చేసి వారు ఇప్పటి వరకు బకాయి పడి ఉన్న ఆస్తి నల్ల పన్నుల మొత్తాన్ని చెల్లించేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఇటీవల వరదల వల్ల సంభవించిన నష్టానికి చెందిన రిపోర్ట్ ను అధికారులు అందజేయాలని, మేయర్ సూచించినట్లు అత్యవసరంగా నిర్మించాల్సిన డ్రైన్ లు వాటికి అనుసంధానంగా ఉన్న నాలా లకు చెందిన నిర్మాణాలకు చెందిన ప్రతిపాదనలు ఇంజనీరింగ్ అధికారులు అందజేయాలన్నారు. నగరంలో కమ్యూనిటీ హాల్ లకు సంబంధించిన ఆస్తి బల్దియా దని, కొన్ని ప్రాంతాల్లో నిర్వహణ సక్రమంగా ఉందని కొన్ని చోట్ల లోప భూఇష్టంగా ఉందని, ఇది సరికాదని నిరుపేదలు శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా ధరలు అందుబాటులో ఉండాలని పెద్ద కమ్యూనిటీ హాల్ లు డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) అధీనంలో ఉంటూ పారదర్శకంగా నిర్వహించేలా చూడాలని సూచించారు. కమ్యూనిటీ హాల్ ను ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రీవెన్స్ ఫిర్యాదుకు సంబంధించిన శానిటేషన్ వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన ప్రతి వారం అందజేసిన ఫిర్యాదుల పురోగతిని కాల్ సెంటర్ సిబ్బంది ఫిర్యాదు దారులకు ఫోన్ చేసి సమస్యల పురోగతిని అడిగి తెలుసుకొని అట్టి స్టేటస్ ను రికార్డులో నమోదు చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం

**దామెర, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సోమవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మరియు పాలకవర్గం మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి. షుగర్ రక్త పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించి 89 మందికి ఉచితంగా మందులు



పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఉపేందర్, సల్ల రజాకర్, శ్రీకాంత్, నర్సింహ చారి మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, నవంబర్ 17,(ప్రజా జ్యోతి):**
సోమవారం పరకాల మండలంలోని లక్ష్మీపురం, వెల్లంపల్లి, పోచారం, కామారెడ్డి పల్లి గ్రామాల్లో సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు లక్ష్మీపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

**ధాన్యం కొనుగోలు నిరంతరం పర్యవేక్షణ జరగాలి**

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) :**
ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోలు నిరంతరం పర్యవేక్షణ జరగాలనీ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తు లను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీ పెట్టుకున్న వారికి తగు సమాచారం అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, మండల స్పెషల్ అధికారులు నిరంతరం విజిట్ చేస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో లు, కలెక్టరెట్ ఏఓ, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- ప్రజల నుండి ఫిర్యాదులకు చెందిన వినతులు స్వీకరణ**



**వరంగల్ సిటీ, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):**
నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులకు చెందిన వినతులను స్వీకరించి పరిష్కారార్థ నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 33, ఇంజనీరింగ్ 29, రెవేన్యూ 06, హెల్త్ మరియు శానిటేషన్ 12, నీటి సరఫరా 06 మొత్తం 86 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తా..**

**- చెన్నాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఉమ్మడి రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 17**
గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో రూ. 25 లక్షల నరేగా మరియు ఎస్డిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువాలు కప్పి, మహిళలు కోలాటాల నడుమ ఘన స్వాగతం పలికారు. జీపీ భవనంలో సెక్రటరీ గదిలో గ్రామ కార్యదర్శికి ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బస్సులకు మహిళలకు ఓనర్లను చేసినట్లు తెలిపారు.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్**
కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ మరియు రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా



కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం రేపు మంగళవారం రేగొండ మండలంలోని భాగిర్దిపేట గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవానికి రావాలని కోరుతూ భాగిర్దిపేట,దుంపిల్లపల్లి గ్రామాలకు చెందిన పలువురు గౌడ కులస్తులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఈరోజు చెన్నాపూర్ గ్రామంలో ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు, కార్యకర్తలు ఉన్నారు.

# బ్యాక్ లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలి

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి**

**ఏటూర్ నాగారం నవంబర్ 17 ప్రజా జ్యోతి**
బ్యాక్ లాగ్ ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలినీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ఎస్ ఓ కి ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి వేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఆరు శాఖలలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, మరియు శాంక్షన్ గానీ కాళీ ఉద్యోగాలను కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి ఆర్థిక శాఖ ద్వారా జి ఓ 1449ని విడుదల చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారు. వాటి కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే కాని రిన్యూవల్ పేరుతో వాటిని యధావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తున్నారు. దీనితో ఏజెన్సీ ప్రాంతం లోని ఆదివాసీ యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో దాదాపు 3431 వివిధ ఉద్యోగాలు కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు, ఇందులో 1600 రెగ్యులర్ ఉద్యోగాలు, వీటిలో అత్యధికంగా 1317 ఉపాధ్యాయ పోస్టులు. కావున ఖాళీగా ఉండి సాంక్షన్ కానీ వాటిని సాంక్షన్ చేసి అన్నిటినీ



రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. అలాగే నాలుగేళ్లుగా రుణాలు అందక ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఆదివాసీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే పథకం అమలు కావడం లేదు కావున ఈ రుణాలను మంజూరు చేసి ప్రభుత్వం ఆదివాసీలకు న్యాయం చేయాలని మరియు సుప్రీంకోర్టు కొట్టివేసిన జీవో నెంబర్ 3 ని వెంటనే పునరుద్ధరించాలి ఆదివాసీ నిరుద్యోగులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగాలు కల్పించాలని, అదేవిధంగా జీవో 1449 రద్దు చేయాలని అన్నారు లేకపోతే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మరియు నిరుద్యోగులతో కలిసి ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పునెం నాగేష్, కురసం చిరంజీవి, కోరం చిరంజీవి, తోలం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏనుమాముల మార్కెట్ కు మాజీ మంత్రి హరీష్ రావు రాక

**- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్ సిటీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి):**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావు మంగళవారం ఉదయం వరంగల్ ఏనుమాముల మార్కెట్ ను సందర్శిస్తున్నట్లు వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తలెత్తుతున్న పత్తి కొనుగోలు సమస్యలు, జిన్నింగ్ మిల్లుల సమ్మె పరిస్థితులు, సిసిఐ కొనుగోళ్ల మందగింపు పై ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడటానికి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను సందర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు, బూత్ కమిటీ బాధ్యులు, రైతు విభాగం, యువజన విభాగం, మహిళా విభాగం నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని నరేందర్ కోరారు.



# మహిళా సమైక్య సంఘాలు జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటుచేయాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- మెప్మా, హార్టికల్చర్ అధికారులతో సమావేశం**



**వరంగల్ సిటీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి):**
నగర పరిధిలో గల మహిళా సమైక్య సంఘాలు జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో అమృత్ మిత్ర పథకంలో భాగంగా మెప్మా, హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమృత్ మిత్ర పథకంలో భాగంగా మెప్మా తో పాటు హార్టికల్చర్ వారు సమన్వయం చేసుకుంటూ మూడు పార్కులలో విధులు నిర్వహించడానికి స్వయం సహాయక గ్రూపు (ఎస్ హెచ్ జీ లను) గుర్తించాలని అన్నారు. ఇందుకోసం అనుమతులు రావడం జరిగిందని, పార్కులు, మీడియన్లు, నర్సరీలలో పనుల నిర్వహణ కోసం మూడు ప్రాజెక్టులు రావడం జరిగిందని ఇందుకు చెందిన ఎంపికలు చేపట్టాలని తెలిపారు. అన్ని మహిళా సమాఖ్యల జనరల్ బాడీ (జీబి) ల మీటింగ్ లు ఏర్పాటు చేయాలని నియోజక వర్గానికి ఒకటి చొప్పున నాలుగు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలతో పాటు మొత్తంగా 16 కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి టెండర్ కు వెళ్లాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి హెచ్ ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, టి ఎం సి లు రమేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం చివరి సోమవారం వేళ శివాలయాలలో భక్తుల సందడి



**నల్లబెల్లి/ నవంబర్ 17(ప్రజాజ్యోతి):**
కార్తీకమాసం చివరి సోమవారం వేళ నల్లబెల్లి మండలంలోని శివాలయాలు భక్తులతో సందడిగా మారాయి. మండల కేంద్రంలోని రాజరాజే శ్వరస్వామి ఆలయం, గుండ్లపహాడ్ పురాతన శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. తెల్లవారుజామున నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక రుద్రాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తులసి. ఉసిరి కోటల వద్ద 365 వత్తులు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు పెందోట మురళీ మనోహర చారి, రాజ కోటయ్య తీర్థప్రసాదాలు అందజేశారు. ఓం నమఃశివాయ నినాదాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి.

# రాష్ట్ర శిశు హక్కుల సంరక్షణ సంఘం చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి ని కలిసిన మండల పరుశురాములు

**వరంగల్ సిటీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర శిశు హక్కుల సంరక్షణ సంఘం చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి ని మాజీ చైర్‌పర్సన్ మండల పరశురాములు సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మండల పరశురాములు తెలంగాణ రాష్ట్రంలో పిల్లల సమస్యలపై చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి తో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో బాల్యవివాహాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, బాల కార్మికత్వ నిర్మూలనకు అవలంబించాల్సిన విధానాలు, ప్రభుత్వ సహకారంతో వృత్తి శిక్షణా కేంద్రాల స్థాపన, శిశు హక్కుల పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ అంశాలపై చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి స్పందిస్తూ, పిల్లలకు సంబంధించిన ప్రతి సమస్యను శిశు హక్కుల సంఘం అత్యంత ప్రాధాన్యతతో పరిగణిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని చైల్డ్



ప్రొటెక్షన్ అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా, పిల్లల రక్షణ, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి బాలబాలిక సురక్షిత భవిష్యత్తు దిశగా ప్రభుత్వం, సంఘాలు, అధికారులు కలిసి కట్టుగా పనిచేస్తేనే సమర్థవంతమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో శిశు హక్కుల సంఘం సభ్యులు చంద్రిణ, అపర్ణ పాల్గొన్నారు.

# ప్రతి రోజు తడి చెత్త ప్లాంట్‌కు చేరాలి

- ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయండి
- నగర మేయర్ గుండు సుధారాణి
- బయో కంపోస్టు ట్రయల్ రన్ ను కమిషనర్ తో కలిసి పరిశీలించిన మేయర్
- నగరంలో 5 ప్రాంతాల్లో యూనిట్ ల ఏర్పాటు

**వరంగల్ సిటీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి):**
ప్రతి రోజు 100 టన్నుల తడి చెత్త సేకరణ లక్ష్యంగా శానిటేషన్ సిబ్బంది పని చేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం నగరంలోని బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వర్మీ కంపోస్ట్ యూనిట్ లో బయో కంపోస్టు ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రయల్ రన్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరానికి సంబంధించి సానిటేషన్ విధానంలో సుస్థిరమైన మార్పును తీసుకురావడానికి ఐదు బయో కంపోస్టు యూనిట్ల ఏర్పాటుకు టెండర్ అవార్డు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా స్థాపిత యూనిట్ పనితీరు పరిశీలనలు భాగంగా ట్రయల్ రన్ ను నిర్వహించడం జరుగుతుందని మిగతా నాలుగు యూనిట్ లు భీమారం వాటర్ ట్యాంక్, నయీమ్ నగర్ ఓల్డ్ మార్కెట్, దేశాయి పేట ఫిల్టర్ బెడ్, కీర్తి నగర్ లో ఓపెన్ ప్లేస్, పోతన నగర్ లో లాండ్రోమార్ట్ పక్కన గల స్థలం ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, నిర్దేశించిన ప్రాంతాలలో విజయవంతంగా కొనసాగడానికి వాటికి అవసరమైన తడి చెత్తను ఏ విధంగా సేకరించాలి, ఒక యూనిట్ కు ఎంత మంది సిబ్బంది అవసరం ఉంటుందో, ఎంత కంపోస్ట్ ఉత్పత్తి అవుతుంది, ఏర్పడ్డ కంపోస్ట్ ను ఏ విధంగా విక్రయించాలి అనే అంశాల గురించి పరిశీలించి అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని అన్నారు. మిగతా నాలుగు చోట్ల ఏర్పాటు చేయనున్న యూనిట్ లకు తడి చెత్త ను అందజేసేలా చూడడంతో పాటు తడి చెత్త సేకరణకు ప్రత్యేకంగా స్వచ్ఛ ఆటోకు ఒక బిన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా తడి చెత్తను అందించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ తడి పొడి చెత్తను



వేరుగా అందించేలా చూడాలని ఇందుకోసం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) వారి సహకారంతో ప్రతి ఆటోకు ఒక వాలంటీర్ ను జత చేసి కంపోస్టు యూనిట్లు, బయోమిథనైజేషన్ ప్లాంట్ లు స్థిరీకరించబడి రాంపూర్ డంప్ యార్డ్ కు జీరో వేస్ట్ వెళ్లడం ప్రధాన ఉద్దేశం అని బయో మిథనైజేషన్ ప్లాంట్ ను బాల సముద్రం మార్కెట్ లో ఏర్పాటు చేయడం కోసం ఎమ్ ఆర్ ఎస్ టెండర్ పిలవడం జరిగిందని అన్నారు. సుమారు 100 టన్నుల సామర్థ్యం గల బయో మిథనైజేషన్ ప్లాంట్ ల ఏర్పాటు కోసం జవాన్ లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన కలిగించి ప్రతిరోజు దాదాపు 100 మెట్రిక్ టన్నుల తడి చెత్తను అందించవలసి ఉంటుందని వీటివల్ల కార్పొరేషన్ పర్యావరణ సహిత, ప్లాస్టిక్ రహిత కార్పొరేషన్ గా రూపాంతరం చెందుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మహా నగరంలోని హోటల్స్, మార్కెట్స్, హాస్టల్ ల నుండి తడి చెత్త సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ మహేందర్, ఏఈ సంతోష్, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర యాగంలో పాల్గొన్న పెసరు దంపతులు

**పరకాల, నవంబర్ 17,(ప్రజా జ్యోతి):**
కార్తీకమాసం సందర్భంగా, పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తి భావంతో నిర్వహించిన మహా రుద్ర యాగంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి సుధేష్ణ దంపతులు పాల్గొన్నారు.యాగశాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, ప్రజల శాంతి%-% సమృద్ధి%-%ఆరోగ్యం కోసం శివానుగ్రహం కలగాలని



దంపతులు ప్రార్థించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూలతను, సత్సంకల్పాలను పెంపొందిస్తాయని డాక్టర్ విజయచందర్ రెడ్డి పేర్కొన్నారు. కార్తీక మాసంలో భక్తుల కోసం ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక దేవతారాధన మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో జయంత్ లాల్, ఎర్రం రామన్న, కసగాని రాజ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్17**



రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం గణపురం మండలంలోని ధర్మరావుపేట,బుద్దారం,గణపురం,కొత్తపల్లి గ్రామాల్లో అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డ రకం సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సక్రమంగా చేపట్టాలని రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. రైతుల కోసం మనం ఉన్నామని విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు.

## కోటగుళ్ళలో కార్తీక సోమవారం సందర్భంగా గోమాతలకు పూజలు

**స్వామివారికి అభిషేకాలు నాగాభరణంతో ప్రత్యేక అలంకరణ**

**కార్తీక చివరి సోమవారం ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర17**



ప్రసిద్దిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ, కార్తీక మాసాల్లో గోపూజ చేయడం ఆలయంలో ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గోమాతను ప్రత్యేకంగా నూతన వస్త్రాలు పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో గణపేశ్వరునికి అభిషేక కార్యక్రమాలు కొనసాగాయి. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీప దానాలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## సికెఎం కళాశాలలో ఆన్ లైన్ వెబినర్

**వరంగల్ సిటీ, నవంబర్ 17(ప్రజాజ్యోతి):**



నగరంలోని దేశాయిపేట లో గల సికెయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం ఆన్లైన్ లో వెబినార్ నిర్వహించడం జరిగింది. కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని అన్నారు. ఆన్లైన్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ సిటీ కళాశాలలో పనిచేస్తున్న గ్రంథాలయ అధ్యాపకులు డా. చేగొని రవికుమార్ పాల్గొని తన ఉపన్యాసంలో ఎలక్ట్రానిక్ వనరుల లభ్యత మరియు పరిశోధన కు సంబంధించిన జాతీయ , అంతర్జాతీయ ఈ పుస్తకాలు, జర్నల్స్ యొక్క ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డా. బి విజయ పాల్ రెడ్డి, గ్రంథ పాలకులు యెస్. అనిల్ కుమార్, డా. అయేషా, డా. సతీష్ కుమార్, వసుధ, ఎన్. స్రవంతి, డా. ఏ. హరిబాబు, వేణుగోపాల్, సుమన్, ధన్య, కావ్య, దీప్తి, శ్రీనివాస్, వివిధ కళాశాల గ్రంథాపాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాకు పోరాట యోధుడు బి.యన్.రెడ్డి పేరును నామకరణం చేయాలి


**నవంబర్ 19న ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని**

**కన్నం వెంకన్న ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**చెన్నారావుపేట నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**
వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని సూర్యాపేట జిల్లాకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 19న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ఏ ఎల్ కె ఎఫ్, అఖిల భారత రైతు సమైక్య,మరియు ఏ ఎల్ ఏ డబ్ల్యు ఎఫ్ అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న మాట్లాడుతూ ఆనాడు నల్గొండ జిల్లాలో సాగునీరు త్రాగునీరు సమస్య జటిలంగా ఉందని ప్రజలు నిత్యం కరువుతో ఆకలి చావులతో అల్లాడుతు మరోపక్క తాగునీరు ఫ్లోరైడ్ తో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతమంతా అవస్థలు పడుతున్నా సమయంలో తుంగతుర్తి సూర్యాపేట కోదాడ ప్రాంతాలతో పాటు ఖమ్మం వరంగల్ జిల్లాలో ఎగువ ప్రాంతాలకు శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంత ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో 1996 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించి అట్టి పనులు పూర్తి చేసేందుకు అనేక పోరాటాలు చేసిన కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల సూర్యపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి, పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరం చేస్తానని ఆయన సంతాప సభలో నేటి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం శోచనీయమని అన్నారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఆయనే స్వయంగా ఈ జిల్లాకు రైతాంగం పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసిన బి.ఎన్.రెడ్డి పేరును పెట్టాలని చెప్పాడని అది మరిచిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని అనడం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఆశ్చర్యంగా అనిపించిందని వారన్నారు అంతేకాదు దామోదర్ రెడ్డి పేరును ప్రకటించటం సరైంది కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున పరిశీలించి బి.యన్ రెడ్డి పేరును చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచే విధంగా ఆయన పోరాటం ఎప్పటికీ గుర్తుండే విధంగా ఆయన పేరును సూర్యపేట జిల్లాకు మరియు శ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ , రైతు సంఘం నాయకులు మెతుకుపల్లి రాజిరెడ్డి, మొర్రి శ్రీను. కార్మిక సంఘం నాయకులు అబ్బదాసి అశోక్, ఎండి గోరేమియ తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



**చెన్న రావు పేట నవంబర్ 17 (ప్రజాజ్యోతి)**
మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం నాడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు కొమురయ్య నివాసానికి చేరుకొని జక్క కొమురయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమురయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారులి.ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ . మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్. జున్నుతుల రాంరెడ్డి. నెక్కొండ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్.దుగ్గండి మాజీ ఎంపీపీ భద్రయ్య. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్ .కొండవీటి ప్రదీప్ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్. మండల కార్యదర్శి సాదు నర్సింగరావు.మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య. మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్. మాజీ ఉప సర్పంచ్ కందికొండ విజయ్. టిఆర్ఎస్వి సదిరం వినయ్ కుమార్. మాజీ ప్రజా ప్రతినిధులు. మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు. మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు. క్లస్టర్ బాధ్యులు. కార్యకర్తలు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# సింగరేణి ఓసీత్రి, జెన్కో కంపెనీలలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి

**బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మంద మహేష్**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్17**
భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారికి గణపురం మండల సమస్యల పైన గణపురం మండలంలోని నిరుద్యోగ యువతకు స్థానిక ఓసి త్రీ లో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో స్థానికులకు 80 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని భారతీయ జనతా యువమోర్చా కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా బండి సంజయ్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కి లేఖ రాయడం జరిగింది ఆ లేఖను గణపురం బిజెపి నాయకులు కలెక్టర్ కి అందజేయడం జరిగింది ఆ లేఖ పై స్పందించిన భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భూపాలపల్లి ఆర్డీవో కి లేఖ రాయడం జరిగింది ఆ లేఖను సోమవారం భూపాలపల్లి ఆర్డీవో రవి కి అందజేశారు మహేష్ మాట్లాడుతూ స్థానికులు ఓసీ జెన్కో కంపెనీ లలో భూములు కోల్పోయిన యువకులు స్థానికులకు అవకాశం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చ రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య , బిజెపి జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య , బిజెపి మండల ఉపాధ్యక్షుడు మాదాసు మొగిలి గౌడ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో వృద్ధులకు ఘన సన్మానం

**అంగన్వాడి టీచర్ దేవమ్మ ఆధ్వర్యంలో ఉల్లాసంగా వయోవృద్ధుల దినోత్సవం**



**చెన్నారావుపేట నవంబర్ 17 ( ప్రజాజ్యోతి)**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు అంగన్వాడి టీచర్ దేవమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం సభ్యులను ఆహ్వానించారు. అనంతరం అంగన్వాడి టీచర్ వృద్ధులకు శాలువా కప్పి పౌష్టికాహారంతో కూడిన ఫలహారాలు పంపిణీ చేశారు. టీచర్ దేవమ్మ మాట్లాడుతూ... వృద్ధులు మన సమాజానికి వెన్నుముక వంటి వారు. వారి జీవితా అనుభవాలు సలహాలు మన తరాలకు దిక్సూచి. వారిని గౌరవించుకోవడం వారి అవసరాలను తీర్చడం మన కనీస ధర్మం. ఈ సన్మానం కేవలం చిన్న కృతజ్ఞత చిహ్నం మాత్రమే అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వృద్ధులలో ఉల్లాసాన్ని ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా వృద్ధులు అంగన్వాడి టీచర్ చేసిన సన్మానానికి హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు అంగన్వాడి సెంటర్ సభ్యులు తల్లులు పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపల్లి ఎర్రబోడు గుట్టలను ధ్వంసం చేస్తూ దొరికిన హిటాచి టిప్పర్ల ను సీజు చేయాలి

**సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**-సిపిఎం రఘునాథ పల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్**

**రఘునాథ పల్లి, నవంబర్ 17 ( ప్రజాజ్యోతి)**



రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి గ్రామం లో కొన్ని రోజులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కాంట్రాక్టర్లు మట్టి తోవ్వుకుంటూ హిటాచి టిప్పర్లతో మట్టిని అమ్ముకోవడం జరుగుతుంది. ఇట్టి విషయంపై రఘునాథపల్లి తహసిల్దార్ పాణి కిషోర్ గారికి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల నాయకులు పొదల నాగరాజు మాట్లాడుతూ ఆదివారం రోజున రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి శివారులోని ఎర్రబోడు గుట్ట సర్వేనెంబర్ 241 (ప్రభుత్వ భూమి)లోనుండి కొద్ది రోజులుగా ప్రభుత్వం అధికారుల అండదండలతో హిటాచితో టిప్పర్లు పెట్టి అక్రమంగా మట్టి తరలించుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో హైవేకు అనుకుని ఉన్న వెంచర్లలో పోసుకుంటూ డబ్బులు సంపాదించుకుంటున్నారని దీనిపై సంబంధిత అధికారులు చొరవ చేసుకుని గుట్టలను పర్యావరణాన్ని జంతువులను పక్షులను కాపాడాలని ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వాన్ని కోరారు వెంటనే హిటాచి టిప్పర్లను సీజ్ చేసి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య,కడారి ఆంజనేయులు, కడారి ఐలయ్య, పొదల లవకుమార్, మీసరగండ్ల నరసయ్య, కుమారు తదితరులు పాల్గొన్నారు

# ఇషా కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ బాడీ చెకప్ పరీక్షలు

- ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి ఉచిత జనరల్ ఓపి సేవలు
- ఇషా కేర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ కాసర్ల వేణు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ఇషా కేర్ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం సోమవారం రెండు రోజులు ప్రజలకు ఫ్రీ బాడీ చెకప్ చేయడం జరిగిందని ఆస్పత్రి మేనేజ్మెంట్ కాసర్ల వేణు తెలిపారు. ఈ సందర్భంగా కాసర్ల వేణు మాట్లాడుతూ..ఇషా కేర్ హాస్పిటల్ లో 9 మంది డాక్టర్లతో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి ఉచిత జనరల్ ఓపి సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆదివారం రోజు సోమవారం ఫ్రీ వాడి చెకప్ కు అనుహ్య స్పందన లభించిందని,మొత్తం 390 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వాటి ఫలితాలు రెండు రోజులలో తెలపనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సోమవారం సుమారు 50 మంది రోగులకు ఆరోగ్యశ్రీ కార్డు కింద జనరల్ ఓపి సేవలు అందించినట్లు తెలిపారు. హాస్పిటల్లో జనరల్ డెంగ్యూ,టైఫాయిడ్, విష జ్వరాలు,బీపీ, షుగర్,ఆయాసం, రక్తహీనత,ఊపిరి తిత్తుల వ్యాధులు,అస్తమా, నిమ్ము,థైరాయిడ్,లివర్ గ్యాస్టిక్



సమస్యలకు చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హాస్పిటల్ లో గైనకాలజీ,ప్రసూతి వైద్య నిపుణులు, మజనరల్ సర్జన్, పీడియాట్రిక్స్,డయాబెటాలజీ,ఆర్థోపెడిక్స్ డాక్టర్ల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు ఏ అనారోగ్య సమస్య వచ్చిన సరైన వైద్య సదుపాయం లేకపోవడం వల్ల తాను ముందుచూపుతో ఇషా కేర్ హాస్పిటల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇషా కేర్ హాస్పిటల్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం

- పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం - చిన్నపిల్లలు దేవుళ్ళతో సమానం
- ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం - అంగన్వాడీ కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి
- కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు - ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ
- రాష్ట్ర పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని పేదరికంలో ఉన్న పిల్లలను ఆరోగ్యంగా ఉంచడం కోసమే ప్రభుత్వం బలమైన ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటుందని,చిన్న పిల్లలు దేవుళ్లతో సమానంగా అంగన్వాడీ టీచర్లు చూసు కోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీ స్కూల్ చిన్నారులకు ప్రతి రోజు 100 మి.లీ పాలపంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర,ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్ర,అదనపు కలెక్టర్ మహేందర్ జీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడీ కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని,ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు. పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురి చేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. సిఎం రేవంత్ రెడ్డి అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని,ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడీ పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని,ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లి దండ్రులతో నిత్యం సమావేశాలునిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీఓ జారీ చేస్తుందని,సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని,అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీలక పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నూతన కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించడం సంతోషకరంగా ఉందని,జిల్లా లోని ప్రతి సెంటర్లో పిల్లలకు సరిపోను ఆట వస్తువులు, పౌష్టికాహారం అందించడానికి చర్యలు తీసుకుంటమని వివరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి ఒక్కరూ చొరువ చూపాలని అన్నారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ మరియు బాల్య వివాహాలపై ఏర్పాటుచేసిన పోస్టర్లు మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ విషయంలో సిడిపిఓలు, సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు ఎంతో కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల పంపిణీ ని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు 100 మీ.లీ పాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి,డిడబ్ల్యుఓ తుల రవి,సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొండాయి బ్రిడ్జి నిర్మాణాలు పనులు

**ఏటూర్ నాగారం నవంబర్ 17 ప్రజాజ్యోతి**



ముమ్మరంగా కొండాయి బ్రిడ్జి నిర్మాణాలు పనులు జరుగుతున్నాయి.16 కోట్ల నిధులతో చేపడుతున్న పనులు అధికారుల పర్యవేక్షణలో వేగవంతంగా కొనసాగుతున్నాయి,నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేపడుతు న్నారూ, అని అధికారులు వాపోతున్నారు. బ్రిడ్జి నిర్మాణం అతి త్వరలో పూర్తయి ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా పనులు ముమ్మరంగా సాగుతుండడంతో దొడ్ల. కొండాయి. మల్యాల ప్రజల కష్టాలు తీరుతాయని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మేడారం మహా జాతరకు దొడ్ల బ్రిడ్జి నుండి వాహనాలు అధికారులు మళ్లించడంతో మల్యాల . కొండయి మీదుగా ఊరటం జంపన్న వాగు వద్దకు చేరుకొని పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలిపివేయడం జరుగుతుంది. మేడారం జాతర సమీపిస్తుండడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాతరకు ముందుగానే బ్రిడ్జి నిర్మాణం పూర్తయి విధంగా కార్యచరణ రూపొందించుకొని ఎప్పటికప్పుడు అధికారులను మానిటరింగ్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని అధికారులు తెలుపుతున్నారు. ఇట్టి దొడ్ల బ్రిడ్జి నిర్మాణం జాతరకు ముందు సకాలంలో పూర్తి కాకపోతే రవాణా కష్టాలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోక తప్పదనే అధికారులు ముందస్తు చర్యలు వేగవంతం చేస్తున్నారు.

## ప్రేమ విఫలం...19ఏళ్ల యువకుడు మృతి

**తరిగొప్పుల, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):**



మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ప్రేమ విఫలమై 19ఏళ్ల యువకుడు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. గ్రామానికి చెందిన పల్లె సంజయ్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. అతడిని ఒంటరిగా పెంచి పెద్దచేసిన తల్లి కూడా నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించడంతో సంజయ్ పూర్తిగా ఒంటరిగా మారిపోయాడు. కుటుంబాన్ని నిలబెట్టడానికి రోజూవారీ కూలీగా గీత కార్మికునిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యక్తిగత బాధల్లో ఉన్న సంజయ్కు ప్రేమ వ్యవహారం కూడా సాఫల్యం కాకపోవడంతో మనస్తాపానికి గురై ఆదివారం సాయంత్రం గడ్డి మందు తాగినట్లు తెలిసింది. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి మరింత దిగజారడంతో ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో సంజయ్ మృతి చెందాడు. యువకుడి వరుస ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు, అతడి మరణం గ్రామంలో దిగ్భ్రాంతిని కలిగించాయి. స్థానికులు కన్నీరు మున్నీరు అవుతూ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్**



**వరంగల్ కలెక్టరేట్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 124 దరఖాస్తులు స్వీకరించడమైనది ఇందులో ఎక్కువ మొత్తంలో రెవెన్యూ జిడబ్ల్యుఎంసీ సమస్యల పై దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాల్సిందిగా జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వీఆర్వో విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, హౌసింగ్ పిడి గణపతి మరియు సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.